క్లుప్తంగా

రైస్‌మిల్లర్ల చలో హైదరాబాద్

సిరిసిల్ల: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని 'రా' రైస్‌మిల్లుల యజమానులు శనివారం చలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు అందించిన ప్రతీ క్వింటాలు ధాన్యానికి 67 కిలోల బియ్యం ఇవ్వాలనే నిబంధనలు పెట్టడం, సీఎమ్మార్ సేకరించకుండా ధాన్యం టెండర్లు నిర్వహించి డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వం ఆంక్షలు విధించడం, పెరిగిన విద్యుత్ చార్జీలు, మిల్లుల్లో నిల్వ చేయలేక పాడయిన వడ్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని రైస్‌మిల్లర్లు చలో హైదరాబాద్‌కు వెళ్లారు. పబ్బ నాగరాజు, రాజిరెడ్డి, చేపూరి నాగరాజు, పురం అనిల్, ప్రభాకర్, శ్రీకాంత్, సత్యంరావు, కిష్టయ్య తదితరులు వెళ్లారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల అర్బన్: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, పెద్దాపూర్‌లో 15 రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు అనుమానాస్పదంగా మృతిచెందారని, మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వసతి గృహాల్లో సరైన వసతులు కల్పించకుండా బోద్యంచూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలను సందర్శించి నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఇక్కడ మట్టే శ్రీనివాస్, కోడం వెంకటేశ్, వావిలాల సాయి, రోహిత్, మూడం సాయి, అరవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

కోనరావుపేట: ఏబీసీడీల వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ ర్యాలీ తీశారు. నాగారంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ జరగాలన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంగలి చంద్రమౌళి, కలకోట రవి, కొమ్ము దేవరాజ్, శివరాజ్, రాములు, ప్రమోద్, రాంప్రసాద్, బొద్దు ప్రశాంత్, అజయ్, మాదిగ కులసంఘ నాయకులు పాల్గొన్నారు.

15న ఇంటింటా జెండా ఎగురవేయాలి

ముస్తాబాద్: ఆగస్టు 15న ఇంటింటా జాతీయ జెండాలను ఎగురవేయాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ కోరారు. మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేశ్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జనార్దన్, వెంకన్న, యెల్ల గిరిధర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహేందర్‌రెడ్డి, మహేశ్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: ఆగస్టు 15లోపు జాతీయ జెండాలను ప్రతి ఇంటిపై ఎగురవేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. 12న కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలోబైక్ ర్యాలీ నిర్వహించనున్నారని, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బందారపు లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, కృష్ణ, స్వామి, రవి, శ్రీకాంత్, రాజు, నంది నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: మండలకేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాలను బీజేపీ పార్టీ నాయకులు శనివారం శుద్ధి చేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని నాయకుల విగ్రహాలను శుద్ధి చేసి పూలమాలలు వేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతకాలను ఎగురవేయాలని కోరారు. హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్లు పెరుక గంగరాజు, అంబాల శ్రీకాంత్ పార్టీ మండల అధ్యక్షుడు రాకేశ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

టీస్టాళ్లలో సిగరేట్లు తాగితే చర్యలు



ముస్తాబాద్: యువకులు, మైనర్ బాలురు టీస్టాళ్లను అడ్డాగా చేసుకొని సిగరేట్లు తాగుతున్నారని ఎస్సై గణేశ్ అన్నారు. మండలకేంద్రంలోని టీస్టాళ్లను శనివారం ఎస్సై తనిఖీ చేశారు. చాయ్ పేరుతో నడిచే హోటళ్లలో యువకులు, విద్యార్థులు సిగరేట్లు తాగుతున్నారన్నారు. చాయ్ హోటళ్లలో సిగరేట్ తాగుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. టీ హోటళ్లలో సిగరేట్లు తాగితే యజమానులపై కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

మార్కెట్‌కు గి'రాఖీ'

- అతివలకు ఉపాధి 'రక్ష'ణ
- సిరిసిల్లలో పేదింట్లో 'రాఖీ' వెలుగులు
- బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి
- జిల్లాకేంద్రంగా తయారీ

సిరిసిల్లటౌన్: అన్న, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయి రాఖీలను తయారు చేస్తూ నిరంతర ఉపాధి పొందుతున్నారు సిరిసిల్ల మహిళలు. ఎన్నో రోజులుగా బీడీ పనుల్లేక ఖాళీగా ఉంటున్న కార్మికులతో తయారీదారులు ఆకట్టుకునే డిజైన్లలో తయారు చేయిస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు సిరిసిల్ల రాఖీలు అమ్ముడుపోతున్నాయి. చూడగానే ముచ్చట గొలిపే రాఖీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వైనంపై సండే కథనం..

సండే స్పెషల్









రాఖీలు తయారు చేస్తున్న మహిళలు

పట్టణంలోని జేపీనగర్‌కు చెందిన అవధూత తేజస్విని – శ్రీహరి దంపతులు ఎనిమిదేళ్లుగా సిరిసిల్లలో రాఖీ తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలో బీడీ పరిశ్రమకు ప్రత్యామ్నాయంగా రాఖీ పరిశ్రమ నడుస్తోంది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, కలకత్తా వంటి ప్రాంతాల్లో తయారయ్యే రాఖీలు ప్రస్తుతం స్థానికంగానే తయారవుతున్నాయి. రాఖీ పండుగ సమీపిస్తుండటంతో ఇక్కడ తయారైన రాఖీలు చిరు వ్యాపారులు, తయారీదారులకు గి'రాఖీ'ని పెంచాయి. ఇక్కడ తయారయ్యే రాఖీలు ఇతర నగరాల నుంచి దిగుమతి అయ్యే రాఖీల నాణ్యతకు తీసిపోకుండా ఉంటున్నాయి. ఖరీదుతో పోలిస్తే సిరిసిల్లలో పట్టణంలో తయారవుతున్న రాఖీలు నాణ్యతగా ఉండటంతో వీటికి ఏటా డిమాండ్ పెరుగుతోంది.

వేలాది డిజైన్లలో..

సిరిసిల్లలో తేజస్విని, శ్రీహరి దంపతులు, రమేశ్‌తో పాటు పలువురు వ్యాపారులు ముంబై, కలకత్తా, ఢిల్లీ నగరాల్లో తయారయ్యే రాఖీలకు ఏమాత్రం తీసిపోని విధంగా రాఖీలు తయారు చేస్తున్నారు. పద్మనగర్, జేపీనగర్ తదితర ప్రాంతాల్లో సుమారు 300 మంది రాఖీల తయారీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వామ్యం వహిస్తూ ఉపాధిని పొందుతున్నారు. రూ.2 మొదలుకొని రూ.100 వరకు ఖరీదు చేసే రాఖీలు ఇక్కడ తయారవుతున్నాయి. వేలాది డిజైన్లలో రాఖీలు తయారు చేస్తూ సిరిసిల్ల, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ తదితర జిల్లాలతో పాటుగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. జిల్లాలోని చందుర్తి మండలం లింగంపేటలో ఏడాది పొడవునా 20 లక్షల రాఖీలు తయారు చేస్తున్నారు. తక్కువ ధరల్లో తయారయ్యే రాఖీలను అక్కడి వ్యాపారులు కొనుక్కొని మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

డిమాండ్ ఎక్కువే

సిరిసిల్ల కేంద్రంగా తయారయ్యే రాఖీల ముడిసరుకు ముంబైలోని మల్లాడ్ ప్రాంతం నుంచి తీసుకొస్తున్నారు. నేటి ట్రెండ్‌కు తగ్గట్టు రంగురాళ్లు, సిల్వర్, గోల్డెన్, దేవుళ్ల బొమ్మలు, వివిధ పార్టీల గుర్తులతో రాఖీలు తయారు చేయడం వీరి ప్రత్యేకత. పెద్ద పెద్ద కంపెనీలకు తీసిపోకుండా అందంగా ప్యాకింగ్ చేయిస్తున్నారు. వెరైటీ మోడల్స్‌లో ఆకట్టుకుంటున్నాయి. వీటిలో డోరీస్, స్టోన్, స్పోన్, రుద్రాక్ష మోడల్స్‌తో పాటు పిల్లలు ఇష్టపడే టెన్‌టెన్, ఫ్రెండ్‌షిప్ రాఖీ వంటివి సుమారు 5వేల డిజైన్లలో రాఖీలు తయారవుతున్నాయి. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి ఆర్డర్లతో సిరిసిల్లలో రాఖీ పరిశ్రమ విస్తరించింది. తక్కువ రేట్లతో బ్రాండెడ్ కంపెనీల రాఖీలను మరిపించడంతో తయారీదారులకు ఆర్డర్లు విరివిగా వస్తున్నాయి.

ఇంటి వద్దే ఉపాధి



ఇంటివద్దే ఉంటూ రాఖీలు తయారు చేసి ఉపాధి పొందుతున్నాం. బీడీలు చుడుతామంటే పనిలేకుంటే రాఖీలను తయారు చేస్తూ రోజుకు రూ.200 సంపాదిస్తున్నాం. రాఖీల తయారీ సులువు. ఏటా వివిధ వెరైటీల్లో రాఖీలు తయారు చేస్తున్నాం.

– ఒగ్గు రుచిత

ఎనిమిదేళ్లుగా తయారీ



మా కుమారుడు, కోడలు మంచి ఆలోచనతో రాఖీల తయారీ ప్రారంభించారు. ఎనిమిదేళ్లుగా రాఖీ పరిశ్రమ నడిపిస్తున్నాం. ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తే వందలాది మందికి ఆరోగ్యకరమైన ఉపాధిని అందిస్తాం. గతేడాది కన్నా ఇప్పుడు వ్యాపారం మెరుగుపడింది.

– అవధూత లలిత

ఇక్కడి రాఖీలే బాగున్నయ్..



మార్కెట్లో చూస్తే సిరిసిల్లలో తయారయ్యే రాఖీలే బాగున్నాయి. నాణ్యతతో వివిధ బ్రాండెడ్ కంపెనీల రాఖీలకు తీసిపోని విధంగా తయారు చేయిస్తున్నారు. తక్కువ రేట్లలో అందమైన రాఖీలు లభిస్తుండటం హర్షదాయకం.

– జక్కుల స్వప్న, సిరిసిల్ల



గంభీరావుపేట: మండలకేంద్రంలో సీతారాంబజార్ ప్రధాన కూడలిలో టీ ఫైబర్ కోసం సీసీరోడ్డును తవ్వారు. తిరిగి సరిచేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తరచూ వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేయాలని పలువురు కోరుతున్నారు.

– పెద్దవేని వెంకటి, గంభీరావుపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048

ఘన నివాళి



వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లో మిద్దె రాములు జయంతికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిద్దె రాములు తన కలలతో ఎన్నో కథలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఇక్కడ మిద్దె పర్శరాములు, కుటుంబ సభ్యులు, కళాకారులు తదితరులు ఉన్నారు.

సబ్‌స్టేషన్ మంజూరు

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో రూ. 1 కోటి 97 లక్షలతో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేయించారని పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య తెలిపారు. సబ్ స్టేషన్ మంజూరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్సై రమాకాంత్

ఎల్లారెడ్డిపేట: దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన 'మాదక ద్రవ్యాలను అరికడుదాం.. సమాజాన్ని కాపాడుదాం' అనే నినాదంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కరపత్రాలను శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని కోరారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలను ప్రభుత్వం పూర్తిగా నిషేధించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, అభిషేక్, సాయి, అనిల్, రాకేష్, శివ, చందు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



బావుసాయిపేటలో చెక్కు అందిస్తున్న పాషా, తదితరులు



ఎల్లారెడ్డిపేటలో చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

కోనరావుపేట: గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా అన్నారు. బావుసాయిపేటకు చెందిన షేక్ షాదుల్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.14 వేల చెక్కును శనివారం అందించారు. జిల్లా కార్యదర్శి నందూగౌడ్, నాయకులు శ్రీనివాస్, దేవయ్య, జంగం దినాకర్, ఖరీం, హైదర్, సంజీవ్, ఊషయ్య తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో సీఎం సహాయనిధి చెక్కులను నాయకులు పంపిణీ చేశారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు అప్సరా ఉన్నీసా, మాజీ ఎంపీటీసీలు పందిర్ల నాగరాణి, ఎలగందుల అనసూయ, నాయకులు పర్శరాములు, నర్సింలు పాల్గొన్నారు.

వీర్నపల్లి: భూక్యతండాలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాదావత్ రవి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీరాం నాయక్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన తేజావత్ బన్నకు రూ.27,000, నునావత్ మంజులకు రూ.58,500, బాదావత్ కమలకు రూ.5వేలు , బాధావతి శివరాంకు రూ.7వేలు, భూక్య మోహన్ రూ.27,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామావత్ తిరుపతి, వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న కేకే మహేందర్ రెడ్డి



తంగళ్లపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వీర్నపల్లి: రెనె హాస్పిటల్ కరీంనగర్, అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాన్ని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఉచిత వైద్యశిబిరాన్ని మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 150 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జిల్లా వైద్యాధికారి వసంతరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతి రెడ్డి, ఆర్‌ఐ ప్రవీణ్, డాక్టర్.రవీంద్ర చారి, అజయ్ కృష్ణ, అరవింద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో శనివారం హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో అపోలో డయాగ్నోస్టిక్ వైద్య బృందం గ్రామస్తులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, నాయకులు నేరెళ్ల నర్సింగం గౌడ్, మచ్చ శ్రీనివాస్, సుద్దాల కరుణాకర్, క్యారం జగత్, మచ్చ ఆంజనేయులు, హ్యూమన్ రైట్స్ మహిళా అధ్యక్షురాలు షాహీదా బేగం, వంగ శ్రీకాంత్, వైద్యసిబ్బంది కూసం రాజు, టి.నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ధర్మారంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు వైద్యాధికారి వేణుమాధవ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. సీహెచ్‌వో కృష్ణమూర్తి, ఎంఎల్‌హెచ్‌పీ చందు, వార్డెన్ శ్రీనివాస్, ఏఎన్ఎం బుజ్జి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కనగర్తిలో..

కనగర్తిలో వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేశారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు సన్నిహిత, దీపిక, హెల్త్ అసిస్టెంట్ సవాయిలాల్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



రాజేశ్‌ను అభినందిస్తున్న లక్ష్మీరాజం

సిరిసిల్లటౌన్: జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కలెక్టరేట్ భవనం ప్రాంగణంలో జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా మాదాసు రాజేశ్, ప్రధాన కార్యదర్శి మంగళారపు రాజేందర్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. వారిని డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, సంఘం ప్రతినిధులు మామిడాల నరేశ్, గోగికార్ రాము, గాజర్ల రవి, యెల్లె హరిప్రసాద్, కాసారపు పర్శరాములు తదితరులు అభినందించారు.

ముస్తాబాద్: మండల బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా చిగురు వెంకన్నను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ శనివారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా దారవేని రాజు, బొమ్మెన ఆంజనేయులు, ఒరగంటి సత్యం, దుంపలపల్లి అజయ్, నల్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా గున్నాల రమేశ్‌గౌడ్, కార్యదర్శులుగా దాసోజు శ్రీనివాస్, చిర్రం మహేశ్, నవీన్, వంశీ, రమేశ్, కోశాధికారులుగా ప్రవీణ్, సాయి, గంధం అజయ్‌లను నియమించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్లలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. వట్టిమల్లకు చెందిన బాజాల రమేశ్ ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నాడు. పోలీసులు ఆపి అనుమతి పత్రాలు అడుగగా లేకపోవడంతో ట్రాక్టర్‌తో సహా కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలో అనుమతులు లే కుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

సంక్షిప్త వార్తలు

● డీజే యజమానులపై కేసు

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేటలో రోడ్డుపై డీజే పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించిన యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన దర్శనాల సంతోష్, చందుర్తికి చెందిన నక్క హేమంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● వ్యక్తి రిమాండ్

కోనరావుపేట: మండలంలోని కనగర్తికి చెందిన చంద్రశేఖర్‌ను ఇసుక తరలిస్తుండగా పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తె లిపారు. గతనెల 31న గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్నాడన్న సమాచారంతో పోలీసులు వెళ్లి అడ్డుకోగా విధులకు ఆటంకం కలిగించి ఇసుకలోడ్ ట్రాక్టర్‌తో పారిపోయాడన్నారు. శుక్రవారం రాత్రి ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసి, చంద్రశేఖర్‌ను మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

● రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కోనరావుపేట: మండలంలోని ఎగ్లాస్‌పూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. వేములవాడ మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన కూస హరీశ్, కూస వంశీ ద్విచక్ర వాహనంపై కోనరావుపేట మీదుగా ఎగ్లాస్‌పూర్ గ్రామానికి వెళ్తున్నారు. సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎగ్లాస్‌పూర్ గ్రామ శివారులో ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఇద్దరిని సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

● పోలీసుల అదుపులో అనుమానాస్పద వ్యక్తి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లిలో శనివారం అర్ధరాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న గుర్తుతెలియని వ్యక్తిని గ్రామస్తులు బంధించారు. ఇటీవల మండలంలోని ఆలయాలను టార్గెట్ చేస్తూ పలు దొంగతనాలు జరుగుతుండడంతో గ్రామాల్లో ప్రజలను పోలీసులు అప్రమత్తం చేశారు. అపరిచితులు గ్రామాల్లోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలో రాత్రిపూట అనుమానాస్పదంగా తిరుగుతున్న సదరు వ్యక్తిని బంధించి పోలీసులకు అప్పగించగా పోలీసులు వివరాల కోసం విచారిస్తున్నారు. అతని వేలిముద్రలు సేకరించి పాత రికార్డులు పరిశీలిస్తున్నారు.

● పరామర్శ

ఎల్లారెడ్డిపేట: కుక్కల బారినుంచి గ్రామ పంచాయతీలు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో చిన్నారులపై కుక్కలు దాడిచేసి గాయపర్చగా శనివారం పరామర్శించారు. ప్రభుత్వం నుంచి బాధితులకు ఆర్థికసాయం అందేలా చూస్తానన్నారు. కుక్క కాటుకు గురైన వారి వివరాలు కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ఇక్కడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, లింగం గౌడ రాంరెడ్డి, బాబు, దేవయ్య, తదితరులున్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడి మృతి

ముస్తాబాద్: కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు బుర్ర రాములుగౌడ్ (60) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స పొందుతున్నాడు. శనివారం తీవ్ర అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆయనకు భార్య మణెమ్మ, కుమారుడు దేవేందర్, కూతుళ్లు రేణుక, మంగ ఉన్నారు.

కేకే నివాళి..

రాములుగౌడ్ మృతదేహం వద్ద కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి నివాళి అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాములు కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. అంతిమయాత్రలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, పెద్దిగారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వొరగంటి తిరుపతి, దీటి నర్సింలు, తలారి నర్సింలు, రాజేశం, సిద్దారెడ్డి, కొండల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, గజ్జెల రాజు, శ్రీనివాస్‌గౌడ్, సత్తయ్య, నరేశ్ తదితరులున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



సిరిసిల్లటౌన్: సాంకేతిక కారణాలతో వెబ్ ఆప్షన్లలో నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. ఈమేరకు శనివారం రాష్ట్ర ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు సత్యనారాయణ, శ్రీకాంత్, పి.సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన

వేములవాడఅర్బన్: వేములవాడలోని చెక్కపల్లి బస్టాండ్ ప్రాంతం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేఖ విధానాల కార్మిక చట్టాలపై శనివారం నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, కోరెపు క్రాంతి, దేవయ్య, పోషయ్య ఉన్నారు.